BHARATH SAMACHAR DIGITAL

15, డిసెంబర్ 2025, సోమవారం భారత్ సమాచార్

సీఐటీయూ జెండా ఆవిష్కరణతో ఉద్యమ పిలుపు



భారత్ సమాచార్, కర్నూలు జిల్లా: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లు కార్మికుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్నాయని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. అంజిబాబు విమర్శించారు. సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభల జయప్రదం కోసం, న్యూ సిటీ చిన్న వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం కృష్ణానగర్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా అంజిబాబు, నగర ప్రధాన కార్యదర్శి ఆర్. నరసింహులు మాట్లాడుతూ.. డిసెంబర్ 31 నుంచి విశాఖపట్నంలో జరగనున్న మహాసభలకు కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రోడ్డుపై వ్యాపారం చేసుకునే చిన్న వ్యాపారులను అధికారుల వేధింపుల నుంచి సీఐటీయూ రక్షిస్తుందని వారు స్పష్టం చేశారు. చట్టాలు రద్దు చేయకుంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మల్లే భాష, గోపాల్, లక్ష్మయ్య, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

© 2025 Bharath Samachar